

జూబ్లీహిల్స్‌లో వేం నరేందర్‌రెడ్డి, ఇతర నాయకులతో బండి రమేష్

భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం: బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్ అన్నారు. సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఆదివారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి బండి రమేష్ మధురానగర్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమై హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా కలిసి తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.



స్థానిక నాయకులతో సమావేశమైన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

మాగంటి సునీతను గెలిపించాలి

బాలానగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తనకు కేటాయించిన ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని బూత్ నాయకులతో సమావేశమై ఎన్నికల ప్రచారం గురించి చర్చించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కార్యదర్శి మహ్మద్ ఖాజా, సిద్దిపేట జడ్పీటీసీ ఎస్.కే.నరేశ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న ఉద్యోగులతో డా.కమలాకర్, డా.యోబు

సేవా రంగం ఉద్యోగులకు అవార్డుల ప్రదానం


కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు హాస్పిటల్ ఉద్యోగులను యాక్ట్ నౌ ఫౌండేషన్ అవార్డులతో సత్కరించారు. మాజీ రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక, వైద్య, విద్య రంగాల్లో సేవలను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. రాందేవ్‌రావు హాస్పిటల్ నుంచి వివిధ విభాగాల్లో సేవలందించిన క్రాంతికుమార్, రాహెల్, మేరీ డేవిడ్, శోభారాణి, శ్యామల, సావిత్రి, సునీత, రాణి, శ్వేతకు అవార్డులు ప్రదానం చేశారు. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా.కమలాకర్, సీఈవో డా.యోబు హర్షం వ్యక్తం చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

దత్తాత్రేయ కాలనీలో శెట్టిబలిజ కార్తీకమాస వన సమారాధన

హైదర్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు కొప్పిశెట్టి రామకృష్ణ, మట్టపర్తి బాలరాజు, సోమశేఖర్, మూర్తి, పేరుశెట్టి, పాండు, సురేష్, సతీష్, రమణ, నాగు తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ ఎండీ ప్రసన్నకుమార్

ప్రసన్నకుమార్‌కు అబ్దుల్ కలాం జీవిత సాఫల్య పురస్కారం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శమని ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ ఎండీ ప్రసన్నకుమార్ మోటుపల్లి అన్నారు. ఆదివారం హైటెక్స్‌లో స్వచ్ఛంద సంస్థ యాక్ట్ నౌ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్‌కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ పురోగతి, పారిశ్రామిక ఆవిష్కరణలు, పర్యావరణ నిర్వహణకు అబ్దుల్ కలాం చేసిన సేవలు చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయన్నారు. కలాం వారసత్వం రాకెట్లు, క్షిపణులకు మించి విస్తరించిందన్నారు. దేశ, ప్రజల శ్రేయస్సు పర్యావరణంతో ముడిపడి ఉంటుందన్నారు. సమాజంలో జీవన నాణ్యతను పెంచే లక్ష్యంతో ఎన్ఎల్‌సీ ఇండియా నిరంతరంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కె.ఎస్.మూర్తి ప్రచురించిన ది డాక్టర్స్ హ్యాండ్ బుక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాక్ట్ నౌ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ బి.ఎస్.మూర్తి, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్మన్ డా.ప్రీతిరెడ్డి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వైస్ ఛైర్మన్ ఫణిరాజు, లెఫ్టినెంట్ కల్నల్ డా.కమలాకర్ పాల్గొన్నారు.

రహదారులే బస్టాపులు..!

ముంబై జాతీయ రహదారిపైనే ఆగుతున్న ఆర్టీసీ బస్సులు

బస్ బేలో ప్రైవేటు వాహనాల పార్కింగ్

పేరుకే జిల్లా బస్టాప్.. ప్రయాణికులను పట్టించుకోని యంత్రాంగం



కూకట్‌పల్లిలోని జిల్లా బస్టాపులో ప్రైవేటు వాహనాల పార్కింగ్



ముంబై జాతీయ రహదారిపై ఆగిన బస్సును ఎక్కుతున్న ప్రయాణికులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఎంజీబీఎస్, జేబీఎస్ ప్రాంతాల నుంచి కూకట్‌పల్లి మీదుగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు నిత్యం పదుల సంఖ్యలో టీజీఎస్ఆర్టీసీ, కేఎస్ఆర్టీసీ, ఎంఎస్ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికుల కోసం కూకట్‌పల్లి ఓమ్నీ హాస్పిటల్, శివానంద రిహాబిలిటేషన్ కేంద్రం మధ్యలో జిల్లాల బస్సులు ఆగేందుకు బస్టాపులు ఏర్పాటు చేసి చాలా సంవత్సరాలయింది. కానీ వాటి నిర్వహణను ఆర్టీసీ, జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ విభాగాల అధికారులు పట్టించుకోకపోవడంతో ఇది ప్రైవేటు వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది.

నామ్‌కే వాస్తేగా జిల్లా బస్టాప్

జంట నగరాలకు సమాన దూరంలో కూకట్‌పల్లి ఉంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుంచి సంగారెడ్డి, సదాశివపేట్, జహీరాబాద్, నారాయణఖేడ్, పిట్లం, నిజామాబాద్‌తో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు ఇదే రూట్‌లో ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ఇక్కడ మూడు రాష్ట్రాలకు చెందిన బస్సులు ఆగుతాయి. కానీ బస్టాప్‌లో కూర్చుంటే అంతే సంగతులు. ఎందుకంటే బస్ బే లోపలికి ఏ ఒక్క బస్సు రాదు. ఇక్కడ జిల్లాలకు వెళ్లే ప్రైవేటు వాహనాలు అయిన బొలెరో, తుఫాన్ వాహనాలకు పార్కింగ్ అడ్డాగా మారి పోయింది. దీంతో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ జాతీయ రహదారిపైనే బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి. ఏ బస్సు ఎప్పుడు వస్తుందన్నది సమయ పట్టిక ఉండదు. ఇక్కడ బస్ మిస్ అయిందంటే పటాన్‌చెరు వెళ్లాల్సి వస్తోందని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి తెలంగాణలోని జిల్లాలు, కర్ణాటకలోని బీదర్, గుల్బర్గా, మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. ఉద్యోగ, వ్యాపార, ఉపాధితో పాటు నగరంలో మెరుగైన వైద్యం కోసం రోజూ వేల మంది ఆయా ప్రాంతాల నుంచి నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. పనులు ముగించుకొని స్వగ్రామాలకు వెళ్లేందుకు కూకట్‌పల్లి బస్టాపు వచ్చి బస్సులు ఎక్కుతుంటారు. కానీ ఇక్కడ మౌలిక సదుపాయాలు ఏమాత్రం లేవు. గతంలో లక్షలు వెచ్చించి మూడు, నాలుగు షెల్టర్లు ఏర్పాటు చేసినా అవి కేవలం ప్రకటనల కోసం ఉపయోగపడుతున్నాయి.

బస్సు కోసం రహదారిపైనే నిల్చున్నాం



బేగంపేటలో మా బంధువు హాస్పిటల్‌లో ఉంటే చూడటానికి వచ్చాం. తిరిగి మా ఊరికి పోయేందుకు జిల్లా బస్సు కోసం వేచి చూస్తున్నా. బస్టాపులోకి బస్సు రాదని రహదారిపైనే నిల్చున్నా. ఇక్కడ నిలిపిన ప్రైవేటు వాహనాల వల్లనే బస్సులు బస్ బేలోకి రావడం లేదు. ఏ సమయంలో బస్సు వస్తుందో చెప్పలేని పరిస్థితి. ఇక్కడ ఆయా రాష్ట్రాల సర్వీసు వివరాలు కూడా ప్రదర్శిస్తే బాగుంటుంది.

- మహ్మద్ సోయబ్, నారాయణఖేడ్

బస్ బేలో బస్సులు ఆగేలా చూడాలి

పిల్లా పాపలతో బస్సు కోసం దూర ప్రాంతాలకు వెళ్లేవారు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. బస్ బేలో ప్రైవేటు వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ అధికారులు జిల్లాలకు రాకపోకలు సాగించే ప్రాంతాల పేర్లు, సమయ వేళలు బోర్డు పెట్టాలి.

- శంకర్, ప్రైవేటు ఉద్యోగి, పాపిరెడ్డినగర్

సందడిగా సదర్ సమ్మేళనం



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ జలకన్య హోటల్ వద్ద అనిల్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. వారు సదర్ ఉత్సవాన్ని ప్రారంభించి యాదవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, జిల్లా గణేష్, కాశీనాథ్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, పోశెట్టిగౌడ్, నిరంజన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీలో జరిగిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఎండీ ఇబ్రహీం, నరేష్, నాగేశ్వరరావు, చంద్రమోహన్, సాగర్, శివ, మజర్, యూనిస్, అకిమ్, జలీల్, గఫూర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 25, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 30, బజ్జి మిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 31, క్యాబేజీ 23, బీన్స్ 55, క్యారెట్ 60, గోబి పువ్వు 30, దొండకాయ 37, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 60, క్యాప్సికం 60, అలుగడ్డ 28, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 50, ఉల్లిపొరక 60, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 45, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆకాకరకాయ 80. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సామాజిక న్యాయం కోసం సాహిత్యాన్ని సృష్టించాలి

● బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ బీ.ఎస్.రాములు



అఖిల భారత పర్యటన, ఇంద్ర కమలం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాములు, సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ జెల్లి విద్యాధర్, బిక్కి కృష్ణ

రాంనగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): యువ రచయితలు, కవులు, కవయిత్రులు సామాజిక న్యాయం కోసం సాహిత్యాన్ని సృష్టించాలని బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ బీ.ఎస్.రాములు పేర్కొన్నారు. తాను దేశమంతా పర్యటించి ప్రత్యామ్నాయ సాహిత్యసృష్టితో ప్రజా ఉద్యమాలు నిర్మించామన్నారు. దళిత, బహుజనులు చైతన్యవంతులై రాజ్యాధికారం చేపట్టిన నాడే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో భారతీయ సాహిత్యం, అనువాద ఫౌండేషన్ సౌజన్యంతో విమలా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన బీ.ఎస్.రాములు రాసిన అఖిల భారత పర్యటన, మామిడిపల్లి ఇంద్రాణి రాసిన ఇంద్ర కమలం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకాలను బైసా దేవదాస్‌తో కలిసి బీ.ఎస్.రాములు ఆవిష్కరించి మాట్లాడారు. ఇంద్రాణి చిన్న వయసులోనే అద్భుత కవిత రాశారని ప్రశంసించారు. సరళమైన భాషలో వస్తు వైవిధ్యంతో సరికొత్త అభివ్యక్తితో కవిత రాశారని అన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ జెల్లి విద్యాధర్, నారగోని, బైసా దేవదాస్, డాక్టర్ అనంత పద్మనాభరావు, మువ్వ శ్రీనివాసరావు, కవయిత్రులు జ్వలిత, జాజుల గౌరీ, డాక్టర్ రాధ కుసుమలు పాల్గొని మాట్లాడారు. దళిత, బహుజన యువకులను కవులుగా, కథా రచయితలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఇంద్రకమలం కవితా పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. ఈ సందర్భంగా గ్రంథ రచయితలను సత్కరించారు.



కాపు సేవాసమితి కార్తీక వన భోజనాలు

దుండిగల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : హెచ్ఎంటీ శివాలయ ఆలయం వద్ద వీఎంఆర్ కాపు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన భోజనాల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై ప్రసంగించారు. అన్ని కులాల వారు ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో వన భోజనాలకు వెళ్లడం సాంప్రదాయకంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్ కాపు సంఘం అధ్యక్షులు మూర్తి, కోటేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట కోటేశ్వరరావు మల్లారెడ్డి, వాసు, వెంకట రాఘవరావు, నాగకిషోర్ పాల్గొన్నారు.



శివకుమార్ యాదవ్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కమిషనర్ అవినాష్ మహంతి

శభాష్.. శివకుమార్

వాహనదారుడిని కాపాడిన ట్రాఫిక్ మార్షల్‌కు ప్రశంసలు

గాజులరామారం, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణ లో నిబద్ధతగా పనిచేస్తూ, ప్రమాదాల బారిన పడకుండా ఓ వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ మార్షల్ కట్టెబోయిన శివకుమార్‌యాదవ్ ఎంతో మంది మన్ననలు పొందాడు. తాను చేస్తున్న ఉద్యోగంతో పాటు సామాజిక సేవలో ముందుండే శివకుమార్ వారం రోజుల క్రితం సూరారం చౌరస్తాలో ట్రాఫిక్ మార్షల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రమాదవ శాత్తు బస్సుకింద పడబోతున్న ఓ ద్విచక్ర వాహనదారుడిని గమనించిన శివకుమార్ యాదవ్ అతడిని కాపాడాడు. అతని ధైర్య సాహసాలు ప్రదర్శించి కాపాడడంతో మెచ్చిన ఉన్నతాధికారులు శివకుమార్‌యాదవ్‌ను సన్మానించి, అభినందించారు. విషయాన్ని సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నర్సింహారావు తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆయన కార్యాలయంలో ట్రాఫిక్ మార్షల్ సేవలను అభినందిస్తూ, రూ. 21 వేల నగదు, అవార్డును ప్రత్యేకంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రమాద సమయంలో శివకుమార్ యాదవ్ చూపిన ధైర్యం అప్రమత్తత ఎందరికో ఆదర్శనీయమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రతీ ఒక్కరూ ప్రజల భద్రతత పట్ల ఇలాంటి నిబద్ధతతో పని చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పేర్కొన్నారు.

మీ కోసం..

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా ? గుంతలు పడి ఉన్నాయా ? రోడ్లపై నీరు నిలుస్తుందా ? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా ? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	- 9154299633.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	- 9701365524.
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	- 7331189482.
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	- 7331170683.
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	- 7995007398.
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	- 9948152336.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	- 9909732030.
హైదర్‌నగర్- నీలం రాజీవ్, ఏఈఈ	- 7995009083.
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	- 7337557252.

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	- 9949994029.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	- 8897507965.
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	- 7337367270.
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	- 9381121636.
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	- 7337367270.
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	- 9701362691.
మూసాపేట్, శైలజ, ఏఈఈ	- 9347357473.
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	- 9703896873.



అవార్డు అందుకుంటున్న రిషి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ

ఎక్సలెన్స్ అవార్డ్స్

హైదర్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని టీహబ్‌లో బ్రెయిన్ ఓ విజన్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ బుద్ధా చంద్రశేఖర్, జెఎన్‌టీయూ కాకినాడ వైస్ చాన్సలర్ శివ రామకృష్ణ ప్రసాద్, బ్రెయిన్ ఓ విజన్ సీఈఓ గణేష్‌నాగ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 300 నామినేషన్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. హైదర్‌నగర్‌కు చెందిన రిషి ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చిన భారత ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డును కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ అందుకున్నారు.

నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● కాపు సంఘం సభ్యులకు మంత్రులు పొన్నం, వివేక్ విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

గచ్చిబౌలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్‌లోని మినర్వ హోటల్‌లో ఆదివారం కాపు సంఘం సభ్యుల ఆత్మీయ సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ మాజీ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.. కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపులకు అన్ని రకాలుగా అండగా ఉందని, నవీన్‌యాదవ్ విజయానికి కృషిచేయాలని కోరారు. కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు మాట్లాడుతూ.. అందరం కలిసికట్టుగా నవీన్‌యాదవ్‌ను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మిర్యాల ప్రీతం, గాలి అనిల్, శ్రీరామ్, రమేష్‌నాయుడు, శ్యామ్, కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు 'ఇందిరమ్మ ఇళ్ల' కనెక్షన్‌లా?

నిజాంపేట్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌లోని ప్రభుత్వ స్థలం సర్వేనెంబరు 233/15లో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3 నుంచి అక్రమంగా డ్రైనేజీ కనెక్షన్ ఇస్తున్నారని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ తెలిపారు. అక్రమ నిర్మాణాలకు ఇందిరమ్మ ఇళ్ల నుంచి కనెక్షన్ ఎలా ఇస్తారని అధికారులను ఆయన ప్రశ్నించారు. సీపీఐ నాయకుడు దస్తగిరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్మించిన అక్రమ నిర్మాణాల వద్ద ధర్నా నిర్వహించి ఆయన మాట్లాడుతూ, ఈ అక్రమ నిర్మాణంపై జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీఓ, బాచుపల్లి తహశీల్దార్‌కు, కార్పొరేషన్ కమిషనర్‌కు, ఆర్ఐకి, సర్వేర్లకు తాము పలుమార్లు ఫిర్యాదు చేశామని, ఏ ఒక్కరు కూడా కనీస చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ అక్రమ డ్రైనేజీ కనెక్షన్ అధికారులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ధర్నాలో సీపీఐ నాయకులు ఈశ్వర్, రాంబాబు, మల్లేష్,రాజు, రామాంజనేయులు, వినాయక్, జగదీష్, పి. కవిత, సుధ, అంజలి, లత, కుసుమ తదితరులు ఉన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్

హైదర్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీలో జరిగిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాలకు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక గ్యార్మీ షరీఫ్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఎండీ ఇబ్రహీం, నరేష్, నాగేశ్వరరావు, చంద్రమోహన్, సాగర్, శివ, మజర్, యూనిస్, అకిమ్, జలీల్, గఫూర్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో సదర్ సమ్మేళనం..

ఆల్విన్‌కాలనీ డివిజన్ జలకన్య హోటల్ వద్ద అనిల్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరయ్యారు. వారు సదర్ ఉత్సవాన్ని ప్రారంభించి యాదవులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, జిల్లా గణేష్, కాశీనాథ్‌యాదవ్, ఎండీ ఇబ్రహీం, పోశెట్టిగౌడ్, నిరంజన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు తదితరులు

దత్తాత్రేయ కాలనీలో శెట్టిబలిజల వన సమారాధన

హైదర్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు కొప్పిశెట్టి రామకృష్ణ, మట్టపర్తి బాలరాజు, సోమశేఖర్, మూర్తి, పేరుశెట్టి, పాండు, సురేష్, సతీష్, రమణ, నాగు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి నవతారెడ్డి రాజీనామా

చందానగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): చందానగర్ మాజీ కార్పొరేటర్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి బొబ్బా నవతారెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను అర్బన్ జిల్లా అధ్యక్షుడికి అందజేశారు. వ్యక్తిగత కారణాలతో పార్టీ సభ్యత్వానికి, జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



పురస్కారం అందుకుంటున్న ప్రసన్నకుమార్

ప్రసన్నకుమార్‌కు అబ్దుల్ కలాం జీవిత సాఫల్య పురస్కారం అందజేత

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శమని ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ ఎండీ ప్రసన్నకుమార్ మోటుపల్లి అన్నారు. ఆదివారం హైటెక్స్‌లో స్వచ్ఛంద సంస్థ యాక్ట్ నౌ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్‌కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ పురోగతి, పారిశ్రామిక ఆవిష్కరణలు, పర్యావరణ నిర్వహణకు అబ్దుల్ కలాం చేసిన సేవలు చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయన్నారు. కలాం వారసత్వం రాకెట్లు, క్షిపణులకు మించి విస్తరించిందన్నారు. దేశ, ప్రజల శ్రేయస్సు పర్యావరణంతో ముడిపడి ఉంటుందన్నారు. సమాజంలో జీవన నాణ్యతను పెంచే లక్ష్యంతో ఎన్ఎల్‌సీ ఇండియా నిరంతరంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కె.ఎస్.మూర్తి ప్రచురించిన ది డాక్టర్స్ హ్యాండ్ బుక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాక్ట్ నౌ వ్యవస్థాపకుడు, చైర్మన్ బి.ఎస్.మూర్తి, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ చైర్మన్ డా.ప్రీతిరెడ్డి, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వైస్ చైర్మన్ ఫణిరాజు, లెఫ్టినెంట్ కల్నల్ డా.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయం.. నిత్య పూజలకు నెలవు

ఏడాది పొడవునా స్వామివారికి విశేష పూజలు

భక్తుల ఆదరణ పొందుతున్న భెల్ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం



భెల్ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం



అన్నపూర్ణాదేవి అన్నసత్రం

భెల్‌కాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి భక్తులు, మాలధారణ చేసే స్వాములకు ఆధ్యాత్మిక క్షేత్రంగా భాసిల్లుతూ శబరిమల తరహాలో పూజా కార్యక్రమాలకు వేదికగా మారింది భెల్ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం. పలు అయ్యప్ప ఆలయాల్లో కేవలం కార్తీక మాసంలో నిర్వహించే మండల పూజల సమయంలో మాత్రమే మాలధారణకు అవకాశం ఉంటుంది. అయితే బీహెచ్ఈఎల్‌లోని దేవాలయంలో ఏడాది పొడవునా నిత్యపూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాలతో పాటు మాలధారణకు అవకాశం ఉంటుంది.

కార్మికుల కోరికతో ఆలయం..

బీహెచ్ఈఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కొందరు కేరళకు చెందిన కార్మికులు మండల పూజల రోజుల్లో అయప్ప మాలలు వేసుకుని వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని స్వామివారి పాత కల్యాణ మండపంలో ఉండేవారు. 55 ఏళ్ల పాటు ఇదేవిధంగా పూజలు నిర్వహించడంతో ఆనవాయితీగా వచ్చింది.కాగా ప్రతి ఏటా అయ్యప్ప భక్తుల సంఖ్య పెరగడం, వేలాది మంది మాల ధరించడం, పూజలు నిర్వహిస్తుండడంతో అయ్యప్పకు ప్రత్యేక దేవాలయాన్ని నిర్మించాలనే సంకల్పం మొలకెత్తింది. దీంతో స్వామివారికి ప్రత్యేక ఆలయాన్ని నిర్మించాలని భక్తులు, కాలనీవాసులు, కార్మికులు నిర్ణయించి స్థలాన్ని కేటాయించాలని భెల్ యాజమాన్యాన్ని కోరారు. వారి కోరిక మేరకు భెల్ యాజమాన్యం కాలనీలోని దేవాలయాల ప్రాంగణంలోనే దశాబ్ద కాలం క్రితం దాదాపు నాలుగు ఎకరాల భూమిని కేటాయించింది. దేవాలయ నిర్మాణానికి యాజమాన్యం పరోక్షంగా సహకరించగా భక్తులు, కార్మికులు విరాళాలు అందజేశారు. దీంతో చిన్నపాటి నిర్మాణంతో ప్రారంభమైన అయప్ప దేవాలయాన్ని దినదినాభివృద్ధి చేస్తూ దాదాపు కోటి రూపాయల వ్యయంతో పూర్తి స్థాయిలో ఆధునీకరించి జిల్లాలోనే అతిపెద్ద దేవాలయంగా మార్చారు. పంచలోహాలతో అయ్యప్ప స్వామి మూలవిగ్రహాన్ని తయారు చేయించి కేరళ సంప్రదాయం ప్రకారం ప్రతిష్ఠించారు. దేవాలయం ప్రాంగణంలో గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, భగవతి అమ్మవారు, నాగదేవతల ఆలయాలను సైతం నిర్మించారు.

మొదలైన మాలధారణలు..

ఏటా నవంబరులో మండల పూజల సమయంలో వేసుకునే అయ్యప్పమాలలు ప్రస్తుతం ఇప్పటి నుంచే వేసుకుంటున్నారు. ఇప్పటికే దాదాపు 400 మంది మాలధారణ చేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా భెల్ టౌన్‌షిప్‌లో కోటి రూపాయల వ్యయంతో ఆధునీకరించిన దేవాలయం అత్యంత ప్రాచుర్యం పొందడంతో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పూజలు చేస్తుంటారు.

నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాపు సంఘం సభ్యులకు మంత్రులు పొన్నం, వివేక్ విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

గచ్చిబౌలి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్‌లోని మినర్వ హోటల్‌లో ఆదివారం కాపు సంఘం సభ్యుల ఆత్మీయ సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, రాజ్యసభ మాజీ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.. కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపులకు అన్ని రకాలుగా అండగా ఉందని, నవీన్‌యాదవ్ విజయానికి కృషిచేయాలని కోరారు. కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు మాట్లాడుతూ.. అందరం కలిసికట్టుగా నవీన్‌యాదవ్‌ను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మిర్యాల ప్రీతం, గాలి అనిల్, శ్రీరామ్, రమేష్ నాయుడు, శ్యామ్, కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

వన మహోత్సవాలతో ప్రజల్లో ఐకమత్యం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- కమ్మ సంఘం కార్తీక వన భోజనాలకు హాజరు

మియాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏటా కార్తీకమాసంలో ఏర్పాటు చేసే వన మహోత్సవాలకు ప్రాముఖ్యత ఉందని, కుటుంబాలను ఒక చోటుకు చేర్చి వారిలో ఐకమత్యం పెంచేందుకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్‌లో బీహెచ్ఈఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ప్రాంతాల వారి ఆధ్వర్యంలో 29వ కమ్మ సంఘం కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కుల సంఘాలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, దీని వల్ల సంఘం సభ్యుల్లో ఐక్యత పెరుగుతుందన్నారు. కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. కుల పెద్దలు సంఘంలోని వారికి అండగా ఉండాలని కోరారు. కమ్మ సంఘం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, వారికి తన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సతీష్‌కుమార్, సీనియర్ నాయకుడు బండి రమేష్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, కమ్మ సంఘం సభ్యులు లయన్ ఘట్టమనేని బాబూరావు, చంద్రమౌళి, కొల్లి వెంకటేశ్వరరావు, రావి పాపారావు, శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాపు సంఘాల వన మహోత్సవం

- హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

భెల్‌కాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించి వారిని నిపుణులుగా తీర్చిదిద్ది సమాజాభివృద్ధికి కుల సంఘాలు కృషి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. శ్రీకృష్ణదేవరాయ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం భెల్ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో 59వ కార్తీకమాస వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాపు సంఘం రాష్ట్ర నాయకుడు అరవ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి, పటాన్‌చెరు నియోజకవర్గాలకు చెందిన దాదాపు పది వేల మంది కాపు కులస్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, సంఘాల్లోని పెద్దలు యువతకు చేయూతనందిస్తూ వారిని ప్రోత్సహించాలని సూచించారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడి, మన సంస్కృతి సంప్రదాయాలను విస్మరిస్తున్న నేటి తరానికి పండుగలు, వాటి విలువలను వివరించాలని చెప్పారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కుల సంఘాలు తమ తోటి కులస్థులకు చేయూతనందించడమే కాకుండా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు చేయూతనందించి, నిరక్షరాస్యత నిర్మూలన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు నాగమోహన్, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, జ్ఞాపికలను అందజేశారు.



నగదు బహుమతి అందజేస్తున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్

గోవుల సంరక్షణ అందరి బాధ్యత

- కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

రాంనగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గోవుల పెంపకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ గోసేవ విభాగం ఆధ్వర్యంలో భారత గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానం అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి ఆదివారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ కళాశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఆర్ఎస్ఎస్ క్షేత్ర ప్రచారక్ భరత్‌కుమార్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆవు పాలు విశ్వానికే తల్లి అని అన్నారు. గోవుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గోవుల పోషణను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రయోజనం పొందాలని సూచించారు. తెలంగాణ గోసేవ విభాగం ప్రతినిధి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో 4లక్షల 12వేల మందికిపైగా పాల్గొన్నారన్నారు. మొదటి బహుమతి లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి రూ.50వేలు, తృతీయ బహుమతి రూ.25వేలతో పాటు 10మందికి కన్సోలేషన్ బహుమతి ప్రదానం చేశారు.

దళితులకు రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం

- బీసీ కమిషన్ మాజీ చైర్మన్ రాములు



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రాములు తదితరులు

రాంనగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): యువ రచయితలు, కవులు, కవయిత్రులు సామాజిక న్యాయం కోసం సాహిత్యాన్ని సృష్టించాలని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీ.ఎస్.రాములు పేర్కొన్నారు. తాను దేశమంతా పర్యటించి ప్రత్యామ్నాయ సాహిత్యసృష్టితో ప్రజా ఉద్యమాలు నిర్మించామన్నారు. దళిత, బహుజనులు చైతన్యవంతులై రాజ్యాధికారం చేపట్టిన నాడే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో భారతీయ సాహిత్యం, అనువాద ఫౌండేషన్ సౌజన్యంతో విమలా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన బీ.ఎస్.రాములు రాసిన అఖిల భారత పర్యటన, మామిడిపల్లి ఇంద్రాణి రాసిన ఇంద్ర కమలం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ పుస్తకాలను బైసా దేవదాస్‌తో కలిసి బీ.ఎస్.రాములు ఆవిష్కరించి మాట్లాడారు. ఇంద్రాణి చిన్న వయసులోనే అద్భుత కవిత రాశారని ప్రశంసించారు. సరళమైన భాషలో వస్తు వైవిధ్యంతో సరికొత్త అభివ్యక్తితో కవిత రాశారని అన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ జెల్లి విద్యాధర్, నారగోని, బైసా దేవదాస్, డాక్టర్ అనంత పద్మనాభ రావు, మువ్వ శ్రీనివాసరావు, కవయిత్రులు జ్వలత, జాజుల గౌరీ, డాక్టర్ రాధ కుసుమలు పాల్గొని మాట్లాడారు. దళిత, బహుజన యువకులను కవులుగా, కథా రచయితలుగా తీర్చిదిద్దాలన్నారు. ఇంద్రకమలం కవితా పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. ఈ సందర్భంగా రచయితలను సత్కరించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా గంగాపురం గ్రామానికి చెందిన నేరుడి రమేష్ (28) భార్యతో కలిసి నాలుగేళ్ల కిందట వలస వచ్చి మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలోని లక్ష్మీనగర్‌లో నివసిస్తూ కూలిపని చేస్తున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో రమేష్ తాను ఉంటున్న గదిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో భార్యతో గొడవ పడిన భర్త ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలో నివాసం ఉంటున్న బోయిని అశోక్ ఈ నెల 21న రాత్రి 8 గంటలకు తాగిన మత్తులో భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ప్రాంతంలో డెలివరీ బాయ్..

గాజులరామారం, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఊర్లో ఉన్న అన్న ఇంటికి వెళ్లి వస్తానని ఓ యువకుడు అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణ వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన సిద్ధి రాములు కుమారుడు గూడ సిద్దేశ్వర్ (23) మూడేళ్ల క్రితం నగరానికి వచ్చి సూరారం శివాలయ నగర్‌లో ఉంటూ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 19న కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో ఉంటున్న అన్న ఇంటికి వెళతానని గ్రామంలో ఉంటున్న తండ్రికి చెప్పి అన్న ఇంటికి వెళ్లలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రహదారులే బస్టాపులు..!

ముంబై జాతీయ రహదారిపైనే ఆగుతున్న ఆర్టీసీ బస్సులు

బస్ బేలో ప్రైవేటు వాహనాల పార్కింగ్

పేరుకే జిల్లా బస్టాప్.. ప్రయాణికులను పట్టించుకోని యంత్రాంగం



కూకట్‌పల్లిలోని జిల్లా బస్టాపులో ప్రైవేటు వాహనాల పార్కింగ్



ముంబై జాతీయ రహదారిపై ఆగిన బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఎంజీబీఎస్, జేబీఎస్ ప్రాంతాల నుంచి కూకట్‌పల్లి మీదుగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు నిత్యం పదుల సంఖ్యలో టీజీఎస్ఆర్టీసీ, కేఎస్ఆర్టీసీ, ఎంఎస్ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికుల కోసం కూకట్‌పల్లి ఓమ్నీ హాస్పిటల్, శివానంద రిహాబిలిటేషన్ కేంద్రం మధ్యలో జిల్లాల బస్సులు ఆగేందుకు బస్టాపులు ఏర్పాటు చేసి చాలా సంవత్సరాలయింది. కానీ వాటి నిర్వహణను ఆర్టీసీ, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ విభాగాల అధికారులు పట్టించుకోకపోవడంతో ఇది ప్రైవేటు వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది.

నామ్‌కే వాస్తేగా జిల్లా బస్టాప్

జంట నగరాలకు సమాన దూరంలో కూకట్‌పల్లి ఉంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుంచి సంగారెడ్డి, సదాశివపేట్, జహీరాబాద్, నారాయణఖేడ్, పిట్లం, నిజామాబాద్‌తో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు ఇదే రూట్‌లో ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ఇక్కడ మూడు రాష్ట్రాలకు చెందిన బస్సులు ఆగుతాయి. కానీ బస్టాప్‌లో కూర్చుంటే అంతే సంగతులు. ఎందుకంటే బస్ బే లోపలికి ఏ ఒక్క బస్సు రాదు. ఇక్కడ జిల్లాలకు వెళ్లే ప్రైవేటు వాహనాలు అయిన బొలెరో, తుఫాన్ వాహనాలకు పార్కింగ్ అడ్డాగా మారి పోయింది. దీంతో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ జాతీయ రహదారిపైనే బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి. ఏ బస్సు ఎప్పుడు వస్తుందన్నది సమయ పట్టిక ఉండదు. ఇక్కడ బస్ మిస్ అయిందంటే పటాన్‌చెరు వెళ్లాల్సి వస్తోందని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి తెలంగాణలోని జిల్లాలు, కర్ణాటకలోని బీదర్, గుల్బర్గా, మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. ఉద్యోగ, వ్యాపార, ఉపాధితో పాటు నగరంలో మెరుగైన వైద్యం కోసం రోజూ వేల మంది ఆయా ప్రాంతాల నుంచి నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. పనులు ముగించుకొని స్వగ్రామాలకు వెళ్లేందుకు కూకట్‌పల్లి బస్టాపు వచ్చి బస్సులు ఎక్కుతుంటారు. కానీ ఇక్కడ మౌలిక సదుపాయాలు ఏమాత్రం లేవు. గతంలో లక్షలు వెచ్చించి మూడు, నాలుగు షెల్టర్లు ఏర్పాటు చేసినా అవి కేవలం ప్రకటనల కోసం ఉపయోగపడుతున్నాయి.

బస్సు కోసం రహదారిపైనే నిల్చున్నాం



బేగంపేటలో మా బంధువు హాస్పిటల్‌లో ఉంటే చూడటానికి వచ్చాం. తిరిగి మా ఊరికి పోయేందుకు జిల్లా బస్సు కోసం వేచి చూస్తున్నా. బస్టాపులోకి బస్సు రాదని రహదారిపైనే నిల్చున్నా. ఇక్కడ నిలిపిన ప్రైవేటు వాహనాల వల్లనే బస్సులు బస్ బేలోకి రావడం లేదు. ఏ సమయంలో బస్సు వస్తుందో చెప్పలేని పరిస్థితి. ఇక్కడ ఆయా రాష్ట్రాల సర్వీసు వివరాలు కూడా ప్రదర్శిస్తే బాగుంటుంది.

- మహ్మద్ సోయబ్, నారాయణఖేడ్

బస్ బేలో బస్సులు ఆగేలా చూడాలి

పిల్లా పాపలతో బస్సు కోసం దూర ప్రాంతాలకు వెళ్లేవారు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. బస్ బేలో ప్రైవేటు వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ అధికారులు జిల్లాలకు రాకపోకలు సాగించే ప్రాంతాల పేర్లు, సమయ వేళలు బోర్డు పెట్టాలి.

- శంకర్, ప్రైవేటు ఉద్యోగి, పాపిరెడ్డినగర్

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణిని నిర్వహిస్తున్నామని కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నర్సింహులు తెలిపారు. ఈనెల 27వ తేదీన కార్యాలయం ఆవరణలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రజావాణి ఉంటుందని, ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.



చింతల్‌లో మార్చ్ నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బోయిన్‌పల్లి బాగ్ బాలానగర్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. పద్మానగర్ ఫేజ్-2 నుంచి వాజ్‌పాయినగర్, సంజీవయ్యనగర్, శ్రీనివాస్‌నగర్, సుదర్శన్‌రెడ్డినగర్, చింతల్ ప్రధాన రహదారి మీదుగా ఐడీపీఎల్ వరకు 200 మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మార్చ్ నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ చేసిన సేవలు, వారి ఆలోచన, భవిష్యత్ గురించి ప్రజలకు వివరిస్తూ చైతన్యపరిచారు.

అక్రమ నిర్మాణం నిలిపివేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాన్ని కాపాడతారా? లేక కబ్జారాయుళ్లకే వదిలేస్తారా? అనే శీర్షికన ఈ నెల 26న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని అంగడి పేట, కల్లు కాంపౌండ్ ప్రక్కనే దాదాపు 80 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి నిర్మాణం చేపట్టేందుకు బేస్‌మెంట్‌ను నిర్మించారు. శనివారం నిర్మాణం జరుగుతున్న స్థలం వద్దకు కుత్బుల్లాపూర్ మండల ఆర్ఐ విజయ్ కుమార్ పనులను నిలిపి వేసినట్లు స్థానికులు తెలిపారు. ప్లాట్‌కు సంబంధించిన కాగితాలున్నాయని, నిర్మాణం చేస్తున్న వ్యక్తి చెప్పడంతో స్థలానికి సంబంధించిన కాగితాలను తీసుకొని సోమవారం మండల కార్యాలయానికి రావాలని ఆర్ఐ సదరు వ్యక్తికి చెప్పినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలం కాపాడి, ప్రజావసరాలకు ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు.



శివకుమార్ యాదవ్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కమిషనర్ అవినాష్ మహంతి

శభాష్.. శివకుమార్

వాహనదారుడిని కాపాడిన ట్రాఫిక్ మార్షల్‌కు ప్రశంసలు

గాజులరామారం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణ లో నిబద్ధతగా పనిచేస్తూ, ప్రమాదాల భారిన పడకుండా ఓ వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ మార్షల్ కట్టెబోయిన శివకుమార్‌యాదవ్ ఎంతో మంది మన్ననలు పొందాడు. తాను చేస్తున్న ఉద్యోగంతో పాటు సామాజిక సేవలో ముందుండే శివకుమార్ వారం రోజుల క్రితం సూరారం చౌరస్తాలో ట్రాఫిక్ మార్షల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రమాదవ శాత్తు బస్సుకింద పడబోతున్న ఓ ద్విచక్ర వాహనదారుడిని గమనించిన శివకుమార్ యాదవ్ అతడిని కాపాడాడు. అతని ధైర్య సాహసాలు ప్రదర్శించి కాపాడడంతో మెచ్చిన ఉన్నతాధికారులు శివకుమార్‌యాదవ్‌ను సన్మానించి, అభినందించారు. విషయాన్ని సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నర్సింహారావు తీసుకు వెళ్లడంతో తక్షణమే స్పందించిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆయన కార్యాలయంలో ట్రాఫిక్ మార్షల్ సేవలను అభినందిస్తూ, రూ. 21 వేల నగదు, అవార్డును ప్రత్యేకంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రమాద సమయంలో శివకుమార్‌యాదవ్ చూపిన ధైర్యం అప్రమత్తత ఎందరికో ఆదర్శనీయమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రతీ ఒక్కరూ ప్రజల భద్రతత పట్ల ఇలాంటి నిబద్ధతతో పని చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పేర్కొన్నారు.



రోడ్డుపై మూత లేకుండా మ్యాన్‌హోల్

జర చూసి నడపరూ?

గాజులరామారం, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : రద్దీ ఉన్న రోడ్డులో మ్యాన్‌హోల్ మూత పాడైపోయి ఐదు నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గాజులరామారం దేవేందర్‌నగర్‌లోని కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం ఎదుట రోడ్డుపై మ్యాన్‌హోల్ మూత పాడై పోయింది. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డులో మ్యాన్‌హోల్ మూత లేక పోవడం వల్ల మండల కార్యాలయానికి వచ్చేవారే కాకుండా దేవేందర్‌నగర్‌కు వెళ్లే పలు బస్తీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడటం చూసి స్థానికులే ఆ మ్యాన్‌హోల్ గుంతలపై సిమెంట్ నింపారు. నిత్యం ఆ రోడ్డు గుండా అధికారులు, నాయకులు ప్రయాణిస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు.



రోడ్డుపై ఏర్పడిన గుంత.. పైకి తేలిన కంకర

గుంతలను పూడ్చరూ..?

గాజులరామారం, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం రోడ్డులో గుంతలు ఏర్పడి, రోడ్డుపై కంకర పడి ఉంది. ఈ కంకర వల్ల ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారు. అధికారులు ఈ గుంతలను ఎన్నోసార్లు పూడ్చారు కానీ, పూడ్చిన రెండు రోజులకే సమస్య పునారావృతం అవుతుంది. గుంతలను నాసిరకంగా పూడ్చడం వలనే ఇలా జరుగుతుందని మహాదేవపురం కాలనీ వాసులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

చిన్న వర్షానికే కుంటను తలపిస్తున్న రోడ్డు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ ప్రధాన రహదారి షా థియేటర్ వద్ద చిన్నపాటి వర్షం కురిస్తే వరద నీరు నిలుస్తుంది. బుధవారం రాత్రి కురిసిన చిరు వర్షానికే చిన్నపాటి కుంటను తలపించేలా నీరు నిలిచి వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. నిలిచిన నీటిలో ఎక్కడ గుంతలున్నాయోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారులే బస్టాపులు..!

- ముంబై జాతీయ రహదారిపైనే ఆగుతున్న ఆర్టీసీ బస్సులు
- బస్ బేలో ప్రైవేటు వాహనాల పార్కింగ్
- పేరుకే జిల్లా బస్టాప్.. ప్రయాణికులను పట్టించుకోని యంత్రాంగం



కూకట్‌పల్లిలోని జిల్లా బస్టాపులో ప్రైవేటు వాహనాల పార్కింగ్



ముంబై జాతీయ రహదారిపై ఆగిన బస్సును ఎక్కుతున్న ప్రయాణికులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఎంజీబీఎస్, జేబీఎస్ ప్రాంతాల నుంచి కూకట్‌పల్లి మీదుగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు నిత్యం పదుల సంఖ్యలో టీజీఎస్ఆర్టీసీ, కేఎస్ఆర్టీసీ, ఎంఎస్ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రయాణికుల కోసం కూకట్‌పల్లి ఓమ్నీ హాస్పిటల్, శివానంద రిహాబిలిటేషన్ కేంద్రం మధ్యలో జిల్లాల బస్సులు ఆగేందుకు బస్టాపులు ఏర్పాటు చేసి చాలా సంవత్సరాలయింది. కానీ వాటి నిర్వహణను ఆర్టీసీ, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ విభాగాల అధికారులు పట్టించుకోకపోవడంతో ఇది ప్రైవేటు వాహనాల పార్కింగ్‌కు అడ్డాగా మారింది.

నామ్‌కే వాస్తేగా జిల్లా బస్టాప్

జంట నగరాలకు సమాన దూరంలో కూకట్‌పల్లి ఉంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుంచి సంగారెడ్డి, సదాశివపేట్, జహీరాబాద్, నారాయణఖేడ్, పిట్లం, నిజామాబాద్‌తో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు ఇదే రూట్‌లో ఆర్టీసీ బస్సులు నడుపుతోంది. ఇక్కడ మూడు రాష్ట్రాలకు చెందిన బస్సులు ఆగుతాయి. కానీ బస్టాప్‌లో కూర్చుంటే అంతే సంగతులు. ఎందుకంటే బస్ బే లోపలికి ఏ ఒక్క బస్సు రాదు. ఇక్కడ జిల్లాలకు వెళ్లే ప్రైవేటు వాహనాలు అయిన బొలెరో, తుఫాన్ వాహనాలకు పార్కింగ్ అడ్డాగా మారి పోయింది. దీంతో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ జాతీయ రహదారిపైనే బస్సుల కోసం ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి. ఏ బస్సు ఎప్పుడు వస్తుందన్నది సమయ పట్టిక ఉండదు. ఇక్కడ బస్ మిస్ అయిందంటే పటాన్‌చెరు వెళ్లాల్సి వస్తోందని కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల నుంచి తెలంగాణలోని జిల్లాలు, కర్ణాటకలోని బీదర్, గుల్బర్గా, మహారాష్ట్ర నాందేడ్ ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. ఉద్యోగ, వ్యాపార, ఉపాధితో పాటు నగరంలో మెరుగైన వైద్యం కోసం రోజూ వేల మంది ఆయా ప్రాంతాల నుంచి నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. పనులు ముగించుకొని స్వగ్రామాలకు వెళ్లేందుకు కూకట్‌పల్లి బస్టాపు వచ్చి బస్సులు ఎక్కుతుంటారు. కానీ ఇక్కడ మౌలిక సదుపాయాలు ఏమాత్రం లేవు. గతంలో లక్షలు వెచ్చించి మూడు, నాలుగు షెల్టర్లు ఏర్పాటు చేసినా అవి కేవలం ప్రకటనల కోసం ఉపయోగపడుతున్నాయి.

బస్సు కోసం రహదారిపైనే నిల్చున్నాం



బేగంపేటలో మా బంధువు హాస్పిటల్‌లో ఉంటే చూడటానికి వచ్చాం. తిరిగి మా ఊరికి పోయేందుకు జిల్లా బస్సు కోసం వేచి చూస్తున్నా. బస్టాపులోకి బస్సు రాదని రహదారిపైనే నిల్చున్నా. ఇక్కడ నిలిపిన ప్రైవేటు వాహనాల వల్లనే బస్సులు బస్ బేలోకి రావడం లేదు. ఏ సమయంలో బస్సు వస్తుందో చెప్పలేని పరిస్థితి. ఇక్కడ ఆయా రాష్ట్రాల సర్వీసు వివరాలు కూడా ప్రదర్శిస్తే బాగుంటుంది.

- మహ్మద్ సోయబ్, నారాయణఖేడ్

బస్ బేలో బస్సులు ఆగేలా చూడాలి

పిల్లా పాపలతో బస్సు కోసం దూర ప్రాంతాలకు వెళ్లేవారు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. బస్ బేలో ప్రైవేటు వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ అధికారులు జిల్లాలకు రాకపోకలు సాగించే ప్రాంతాల పేర్లు, సమయ వేళలు బోర్డు పెట్టాలి.

- శంకర్, ప్రైవేటు ఉద్యోగి, పాపిరెడ్డినగర్

కాలనీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తా : భరత్ సింహారెడ్డి



అపార్టుమెంట్ వాసులతో భరత్ సింహారెడ్డి

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అపర్ణ అపార్ట్‌మెంట్ ప్రాంతంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి అపార్టుమెంట్ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా శానిటేషన్, స్ట్రీట్ లైట్లు, కాలనీకి వచ్చే ప్రధాన రహదారి తదితర సమస్యలపై అపార్టుమెంట్ వాసులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఐక్యమత్యతతోనే ఆప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. సమస్యలను త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నూతనం గా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆయనకు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉమర్ షేక్, భరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చింతల్ నుంచి ఐడీపీఎల్ వెళ్లే రోడ్డులో నిలిచిన బస్సు



చింతల్ కల్లు కాంపౌండ్ వద్ద రోడ్డుపై నిలిపిన ట్రావెల్స్ బస్సులు

రోడ్లపైనే ప్రైవేట్ బస్సుల తిష్ఠ

కుత్బుల్లాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : చింతల్ మెయిన్ రోడ్డులో ప్రైవేట్ బస్సులను నిలుపుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రావెల్స్ బస్సులు రోడ్లపైనే నిలుపుతుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. చింతల్ కల్లు కాంపౌండ్, షా థియేటర్, గణేష్‌నగర్ బస్టాండ్, హ్యాపీ చింతల్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గంటల తరబడి వాహనదారుల ప్రయాణానికి ఆటంకం కలుగుతుందని పలువురు చెబుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడం వల్లే ట్రాఫిక్ జామ్ అవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ బస్సులు రోడ్లపై నిలుపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలకు 'ఇందిరమ్మ ఇళ్ల' కనెక్షన్‌లా?

నిజాంపేట్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌లోని ప్రభుత్వ స్థలం సర్వేనెంబరు 233/15లో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీ ఫేజ్-3 నుంచి అక్రమంగా డ్రైనేజీ కనెక్షన్ ఇస్తున్నారని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ తెలిపారు. అక్రమ నిర్మాణాలకు ఇందిరమ్మ ఇళ్ల నుంచి కనెక్షన్ ఎలా ఇస్తారని అధికారులను ఆయన ప్రశ్నించారు. సీపీఐ నాయకుడు దస్తగిరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్మించిన అక్రమ నిర్మాణాల వద్ద ధర్నా నిర్వహించి ఆయన మాట్లాడుతూ, ఈ అక్రమ నిర్మాణంపై జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీఓ, బాచుపల్లి తహశీల్దార్‌కు, కార్పొరేషన్ కమిషనర్‌కు, ఆర్ఐకి, సర్వేర్లకు తాము పలుమార్లు ఫిర్యాదు చేశామని, ఏ ఒక్కరు కూడా కనీస చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ అక్రమ డ్రైనేజీ కనెక్షన్ అధికారులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ధర్నాలో సీపీఐ నాయకులు ఈశ్వర్, రాంబాబు, మల్లేష్‌రాజు, రామాంజనేయులు, వినాయక్, జగదీష్, కవిత, సుధ, అంజలి, లత, కుసుమ తదితరులు ఉన్నారు.



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు



వన భోజనాల కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కాపు సేవాసమితి కార్తీక వన భోజనాలు

దుండిగల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): హెచ్ఎంటీ శివాలయ ఆలయం వద్ద వీఎంఆర్ కాపు సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన భోజనాల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై ప్రసంగించారు. అన్ని కులాల వారు ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో వన భోజనాలకు వెళ్లడం సాంప్రదాయకంగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వీఎంఆర్ కాపు సంఘం అధ్యక్షులు మూర్తి, కోటేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట కోటేశ్వరరావు మల్లారెడ్డి, వెంకట రాఘవరావు, నాగకిషోర్ పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ

ఎక్సలెన్స్ అవార్డ్స్

హైదర్‌నగర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని టీహబ్‌లో బ్రెయిన్ ఓ విజన్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ బుద్దా చంద్రశేఖర్, జెఎన్‌టీయూ కాకినాడ వైస్ చాన్సలర్ శివ రామకృష్ణ ప్రసాద్, బ్రెయిన్ ఓ విజన్ సీఈఓ గణేష్ నాగ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 300 నామినేషన్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. హైదర్‌నగర్‌కు చెందిన రిషి ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చిన భారత ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డును కళాశాల కరస్పాండెంట్ రాజశ్రీ అందుకున్నారు.



అవార్డులు అందుకున్న ఉద్యోగులతో డా.కమలాకర్, డా.యోబు

సేవా రంగం ఉద్యోగులకు అవార్డుల ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని రాందేవ్‌రావు హాస్పిటల్ ఉద్యోగులను యాక్ట్ నౌ ఫౌండేషన్ అవార్డులతో సత్కరించారు. మాజీ రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక, వైద్య, విద్య రంగాల్లో సేవలను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. రాందేవ్‌రావు హాస్పిటల్ నుంచి వివిధ విభాగాల్లో సేవలందించిన క్రాంతికుమార్, రాహెల్, మేరీ డేవిడ్, శోభారాణి, శ్యామల, సావిత్రి, సునీత, రాణి, శ్వేతకు అవార్డులు ప్రదానం చేశారు. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా.కమలాకర్, సీఈవో డా.యోబు హర్షం వ్యక్తం చేశారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా గంగాపురం గ్రామానికి చెందిన నేరుడి రమేష్ (28) భార్య, పిల్లలతో నాలుగేళ్ల కిందట వలస వచ్చి మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలోని లక్ష్మీనగర్‌లో నివసిస్తూ కూలిపని చేస్తున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు. ఆరోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో రమేష్ తాను ఉంటున్న గదిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తి అదృశ్యం



బోయిని అశోక్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో భార్యతో గొడవ పడిన భర్త ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లిలో నివాసం ఉంటున్న బోయిని అశోక్ ఈ నెల 21న రాత్రి తాగిన మత్తులో భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి పోయాడు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఈ మేరకు ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్న ఇంటికి వెళ్లి వస్తానని యువకుడు..



గూడ సిద్దేశ్వర్

గాజులరామారం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఊర్లో ఉన్న అన్న ఇంటికి వెళ్లి వస్తానని ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణ వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన సిద్ది రాములు కుమారుడు గూడ సిద్దేశ్వర్ (23) మూడేళ్ల క్రితం నగరానికి వచ్చి సూరారం శివా లయ నగర్‌లో నివాసం ఉంటూ, డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈ నెల 19న కామారెడ్డి జిల్లా, ఎల్లారెడ్డి గ్రామంలో ఉంటున్న అన్న ఇంటికి వెళతానని గ్రామంలో ఉంటున్న తండ్రికి చెప్పి అన్న ఇంటికి వెళ్ల లేదు. ఎంత వెతికినా ఆచూకి లభించక పోవడంతో తండ్రి సూరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బయటకు వెళుతున్నానని చెప్పి భర్త..



ఘన్ శ్యామ్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన భర్త అదృశ్యమయ్యాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఘన్‌శ్యామ్ కుటుంబ సభ్యులతో కలిసి పది రోజుల క్రితం బతుకు దెరువు కోసం వలస వచ్చి, కుత్బుల్లాపూర్ పరిధిలోని యాదిరెడ్డి బండలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలోనే ఉంటూ, అక్కడే కూలిగా పని చేస్తున్నాడు. ఈ నెల 23న ఉదయం ఇంట్లో బయటకు వెళుతున్నానని చెప్పి తిరిగి రాలేదు. దీంతో భార్య బంధువులు, చుట్టు పక్కల వెతికి నా ఆచూకి లభించలేదు. ఆదివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు భార్య ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయం: బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రమేష్ అన్నారు. సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఆదివారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి బండి రమేష్ మధురానగర్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమై హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



జర్నలిస్టు కాలనీ రోడ్డుపై డ్రైనేజీ నీటి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

పొంగుతున్న డ్రైనేజీని అరికట్టాలి

నిజాంపేట్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ గ్రామంలోని జర్నలిస్టు కాలనీకి వెళ్లే రోడ్డులో డ్రైనేజీ, వర్షం నీరు కలుషితమై రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ సమస్య నిరంతరం సమస్యగానే మారింది. ఈ విషయమై గ్రామ బీజేపీ శాఖ అధ్యక్షుడు భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆ రోడ్డులో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్ర సాయిలో పర్యటించారు. ఈ రోడ్డు పరిస్థితిని చూస్తే అధికారుల పనితీరు దున్నపోతుపై వర్షం కురిసినట్లుగా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మల్లికార్జున దేవాలయం మొదలుకొని జర్నలిస్టు కాలనీ రోడ్డులో ఓ పక్క శ్రీరామ్ కుంట పార్కు, మరోక పక్క సాయిబాబా దేవాలయం రోడ్డులో ప్రజలు నడవడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. ఇంకా నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



రోడ్డు పక్కన చెత్తలో తిష్ఠ వేసిన పందులు

బస్తీల్లో పందులను నివారించాలి

గాజులరామారం, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో, రహదారులపై పందులు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్ నుంచి గాజులరామారానికి వెళ్లే రోడ్డులో చెత్త కుప్పలపై పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దేవేందర్‌నగర్‌లో పలు బస్తీల్లో పందులు గుంపులుగా తిరుగుతూ పెద్దగా అరుస్తుండడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం అయితే పందుల బెడద, రాత్రయితే కుక్కల బెడద ఉందని, పలు బస్తీల ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. రోడ్ల పక్కన పడ వేసిన చెత్త కుప్పల్లో పందులు ఆవాసాలు చేసుకొని, అక్కడే తిష్ఠ వేస్తున్నాయని పలువురు చెబుతున్నారు.



బాపునగర్ రోడ్డులో సంచరిస్తున్న కుక్కలు

వీధి కుక్కల స్వైరవిహారం

భయాందోళనలో ప్రజలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపునగర్, సంజీవయ్యనగర్, వాజ్‌పాయినగర్, పద్మానగర్ ఫేజ్-2 పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వాహనదారులు, పాదచారులు అటుగా వెళ్తున్నప్పుడు వెంట పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నాయి, ప్రధానంగా ఉదయం, సాయంత్రం వేళల్లో చిన్నారులు పాఠశాలలకు వెళ్తున్నప్పుడు భయపడుతున్నారు. ఇటీవల వెంకటేశ్వరనగర్‌లో ఓ బాలుడిని కాటు వేసిన విషయం తెలిసిందే. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.